# పసిరిక

"ఇంకా ఎంతమంది ఉన్నారు?" అని అడిగింది పింకీ మోహన్‌సింగ్.

'ఒక్క నిముషం మేడం..!' ఆపరేటర్ మైక్రో కాంప్ స్విచ్ నొక్కాడు. అతడి మేజా మీదున్న గాజు పలక మీద ఒక మూల చలనచిత్రం కనపడసాగింది... చాలా పెద్ద క్యూ ఉంది. ఆడా మగా పిల్లలూ కలిసి రెండొందల మందిదాకా ఉండొచ్చు...ఎస్కామూవర్ మీద ఆఫీసులయి ఉన్నారు. అది మెల్లిగా సాగుతూంది. ఆ మాటే చెప్పాడతను క్యూరేటర్ పింకీ సింగ్‌తో. "అంటే ఇంకో గంటయినా పడుతుంది.." అంటూ ఆమె వరండా నుండి ముందువైపున్న తన ఆఫీసు గదిలోకి నడిచింది. నడుస్తూ నడుస్తూ ఒక్క క్షణం ఆగి ఆ క్రింద, వెనుక వైపు లకువచ్చ తివాసీలా ఉన్న మైదానంకేసి చూసింది

అంచుల్లో రంగు రంగుల పూల మొక్కలతో ఆ ఉద్యానవనం ఒక పెద్ద సీతాకోకచిలుకలా అద్భుతంగా ఉంది. 'యాభై ఏళ్ళ క్రిందా ఇలాగే ఉండేదేమో' అనుకుంది పింకీ.

యాభై ఏళ్ళ క్రింద ఈ తివాసీ మీద పచార్లు చేస్తుండేవాడు జవహర్లాల్ నెహ్రూ...అనుకుంటూనే ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది...1964లో ఆయన కన్నుమూసేనాటికి తానింకా ఈ భూమ్మీద కళ్ళు తెరవలేదు...ఆయన అమరుడైనప్పటి నుండి ఆరకుండా వెలుగుతూంది...అదిగో ఆ అమర జ్యోతి...ఆ మహానుభావుడు ఉండిన ఈ తీన్ మూర్తి భవన్ ఇప్పుడు ప్రపంచంలోని గొప్ప యాత్రా స్థలాల్లో ఒకటయింది. మామూలుగానే రోజుకు వెయ్యి మందికి తగ్గకుండా వస్తుంటారు. గత సంవత్సరం అమెరికన్ అధ్యక్షుడు మైక్‌వాట్లే భారతదేశం వచ్చినప్పుడు—జవహర్లాల్ స్మృతికి అంజలి ఘటిస్తూ—"ఏడు రంగులు కలిసి సూర్య కిరణం అయినట్లుగా త్యాగం, దేశభక్తి, ఆధునికత, మానవత, శాంతి కాముకత, దూరదృష్టి, కార్య దీక్ష అన్న సప్తవర్ణాల సంయోగమే—జవహర్లాల్" అంటూ ఒక అపురూపమైన పాత్రను ఈ నెహ్రూ మ్యూజియంకు బహూకరించారు.

అది అక్షరాలా అపురూపమైనదే! ఆ పాత్ర ఒక అమెరికన్ పురావస్తు ప్రత్యేక బృందానికి ఈజిప్టులో దొరికింది. అద్భుతమైన శిల్పనిర్మాణంతో అలరారే ఆ ఒకటిన్నర అడుగుల ఎత్తు, రెండడుగుల వ్యాసం గల ఆ పాత్ర దేనితో తయారయినది అని ఈ 2005 సంవత్సరపు నాటి టెక్నాలజీ కూడా చెప్పలేకపోతుంది. ఆ పాత్ర ఒక్కసారి ఒక్కొక్క రంగులో కన్పిస్తుంది. నీలంగా గంటసేపు ఆకర్షించిన ఆ పాత్ర హఠాత్తుగా పూదా రంగులోకి మారుతుంది. ఉన్నట్లుండి ఎరుపు ఆకుపచ్చ నవుతుంది. ఆ మార్పులు చూస్తుంటే వేకువజామున ఆకసం వాకిట రంగుల కుంచెలు ఆడుకోవడం గుర్తుకొస్తుంది.

అదుగో అతి భద్రంగా ఆ క్రింద లాన్‌లో గాజు పెట్టెలో ఉంచిన ఆ ఏడు రంగుల పాత్రను చూడడానికి వచ్చే జనం ఇంతా అంతా కాదు. అందులోనూ నవంబర్ 14వ తేదీ అయితే మూడు నాలుగు మైళ్ళ క్యూ ఉంటుంది. వాళ్ళందరూ కూర్చున్న ఎస్కామూవర్ మెల్లిగా కదులుతూంది.

...రెండు వందల మంది అంటే ఇంకో గంట..అంటే రెండున్నర దాటిపోతుంది...ఇంక లంచ్‌కి ఇంటికేమి వెళతాంలే." అనుకున్న పింకీసింగ్ తన చేతి గడియారానికి ఉన్న బటన్లలో ఒకటి నొక్కింది. గడియారం మీద అంకెలు మానేసి అది దూరదర్శన్ రిసీవర్‌గా మారింది. 'బీప్ బీప్...బాం, బీప్ బీప్ బాం' అని సిగ్నల్ ఇవ్వసాగింది.

"ఏమమ్మా పింకీ. ఎందుకు పిలిచావు" అంటూ ఆ గడియారపు తెర మీద కొచ్చిన పింకీ వాళ్ళమ్మ అడిగింది.

"నేనింటికి భోజనానికి రావడం లేదు." అని వివరించి స్విచ్ ఆఫ్ చేసింది పింకీ.

రెండు స్యాండ్విచ్ లను తెప్పించుకుని తిని బ్లాక్ కాఫీ తాగింది పింకీ. రెండు రోజుల నుండీ పాల సైప్లైన్లు మరమ్మత్తులలో ఉండడంతో—పాల మాత్రలు వాడుతున్నారు ఢిల్లీ నగరవాసులు. పాలు లేకపోయినా ఫరవాలేదనుకునే రకం వ్యక్తి పింకీ.

మళ్ళీ మధ్యాహ్నం మూడింటికి యాత్రికుల ప్రవాహం మొదలయింది. సిబ్బందికి తగు హెచ్చరికలు చేసి పింకీ 'క్రీ—కేంద్రం' అనబడే గదిలోకి వెళ్ళింది.

అక్కడ గది మధ్యలో ఉన్న కుర్చీలో కూర్చుంది. కుర్చీ చేతికి ఉన్న ఒక స్విచ్ నొక్కగానే ఆమె తల మీద ఉన్న పెద్ద వర్తులాకారపు వయొలెట్ రంగు దీపం వెలిగింది. క్రమంగా ఆ దీపపు కాంతి ప్రకాశవంతమైంది. అది పూర్తి ప్రకాశాన్ని చేరుకునేసరికి ఆమె ఎదుటి గోడ మీద నాలుగు అడుగుల వెడల్పు, రెండడుగుల ఎత్తున వెలుగు ఫోకస్ అయింది.

పింకీ తన వాచీ చూసుకుంది. మూడూ తొంభై తొమ్మిది అయింది. (అప్పుడు 1996 నుండి ప్రపంచమంతటా కాలమానం దశాంశాల్లోకి మారింది. అప్పటినుండీ గంటకు వంద నిమిషాలు, రోజుకు పది గంటలు.)

నాలుగు అవగానే ఆ ఫోకస్‌లోకి ఇంకో ముగ్గురు వచ్చారు.

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ దేశభక్తుడూ, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన రామచంద్రయ్య తొంభై ఏళ్ళవాడు. అయినా [illegible] నిగనిగలాడే ఒత్తయిన జుట్టుతో దృఢంగా ఉన్నాడు.

పాట్నా నుంచి వచ్చే సుప్రసిద్ధ దిన పత్రిక 'నవవాణి' సంపాదకుడు దివ్యేంద్రసింహ, అహ్మదాబాద్‌లోని స్పేస్ సెంటర్ డైరక్టర్ జనరల్ జనక్ పటేల్‌లు కనపడ్డారు. వారితోబాటు పింకీ కూడా కనపడింది.

నవ్వుతున్న వారి నలుగురి మొహాలు చిన్నవిగా అయి నాలుగు మూలలకు జరిగాయి. మధ్యనున్న ఖాళీ స్థలంలోకి అనౌన్సరు మొహం వచ్చింది.

"గుడీవినింగ్ ఫ్రెండ్స్...ఈ సాయంకాలం జరగనున్న—'21వ శతాబ్దానికి జవహర్లాల్ నెహ్రూ పెట్టిన భిక్ష' అన్న అంశం మీద చర్చలో మీరు పాల్గొంటున్నారు" అంటూ పాల్గొంటున్నవారిని ప్రేక్షకులకు పరిచయం చేసింది.

కార్యక్రమం మొదలయింది. ఎవరి ఊరి లోనే వారున్నా ఆ నలుగురూ కలిసి ఎదురెదురుగా కూర్చున్నట్లు సాగిన ఆ గోష్ఠి—జవహర్లాల్ జన్మదిన సందర్భంగా ఇండియన్ స్పేస్—విజన్ కేంద్రంవారి సమర్పణ. ఆ వక్తలతోబాటు ప్రేక్షకులు కూడా పాల్గొన్న ఆ రసవత్తరమైన గోష్ఠి ఆరింటికి ముగిసింది.

వాకాటి పాండురంగారావ్

యాత్రికుల సమయం అయిదున్నరతో అయిపోయింది. భద్రతా సిబ్బంది, ఇంకో ఇద్దరు ఉద్యోగులు ఉన్నారు. పింకీ ఒకసారి భవనం అంతా తిరిగి చూసి, భద్రతా సిబ్బందిని ప్రత్యేకంగా హెచ్చరించి భవనం వెలుపలకు వచ్చింది.

తన 'స్పై—సైకిల్‌లో' కూచుంది. వేగం, దూరం, గమ్యం అన్నీ ఇంజనుకు డిక్టేట్ చేసింది. వెంటనే ఆ శకటం పైకి లేచింది. ఆమె అటు తిరిగి అద్దంలో మొహం చూసుకుని, జుట్టు సరి చేసుకుంది. వాసెక్—9 నొక్కగానే 'ఒ 3' గాలి సన్నగా వీచింది. ఆమె గట్టిగా లోపలికి పీల్చింది. అలసటంతా పోగా ఆమె ఉత్సాహంతో నిండింది. వాసెక్ మూసింది. బ్రీఫ్‌కేస్‌లో తాను పొద్దున కొన్న ఉంగరం ఉందో లేదో అని చూసుకుంది. ఈలోగా ఎదుట ఉన్న బజర్ మోగింది. ఆమె క్రిందకు చూసింది. ..అప్పుడే చోటాపాలెం వచ్చేసిందే అనుకుంటూండగా ఆమె శకటం క్రిందకి దిగసాగింది. దాసంటూ అదిగో ఖాళీ పార్కింగ్ స్థలంలోకి దిగి ఆగిపోయింది.

విమానం ఎక్కి బొంబాయిలోని తన ఆప్త స్నేహితురాలు రంజన పెళ్ళికి హాజరయింది. ఉంగరం బహూకరించింది. మళ్ళీ ఢిల్లీ చేరే సరికి రాత్రి పదకొండున్నరయింది. ఇల్లు చేరి మంచం మీద వాలేసరికి పన్నెండు దాటింది.

('వెల్ డన్...యంగ్ లేడీ...' అంటూ జవహర్లాల్ తనకో చక్కని గులాబీని బహూకరిస్తున్నాడు. ఎంత గొప్ప క్షణం అది.)

అయితే ఆ రోజు ఏమిటి...

కల ఎగిరిపోగా...కళ్ళు తెరిచింది పింకీ. పవన్ ఫోన్ ప్రదీపం వెలిగి వెలిగి ఆరుతూంది.

లేచి కూచుంది పింకీపింగ్.

''ఎ2 జడ్ 15 కాలింగ్ పి.ఎస్.'' అన్న సందేశం పదేపదే వినబడసాగింది. మంచం కోడుకు ఉన్న బటన్ నొక్కి 'పిఎ? కాలింగ్' అంది పింకీపింగ్

''ఎమర్జెన్సీ ఎట్ టి—ఎం.బి...విబ్‌గ్యార్ జీరో జీరో జీరో'' అంది ఆ గొంతు. 'రిపీట్ మెసేజ్ ఎ2 జడ్ ''5'' అంది పింకీ.


పింకీ పై ప్రాణాలు పైకెగిరిపోయినంత పనయింది.

టి.ఎం.బి.—అంటే తీన్ మూర్తి భవన్. విబ్‌గ్యార్ అంటే 'ఏడు రంగుల పాత్ర. జీరో జీరో జీరో అంటే మాయం అయింది.

మై గాడ్!

ఎవరు, ఎక్కడ, ఎప్పుడు?

వెయ్యి ప్రశ్నలు...లక్ష అనుమానాలు.. అయిదు నిమిషాలలో పింకీ ఆఫీసుకు దూసుకు వెళ్ళింది. సూర్యుడింకా ఉదయించలేదు.



* * *

ఉదయాకాశం పురిటి నొప్పులు పడుతూంది వెలుగు దారను కనడం కోసం.

''హలో! ఏమిటి కబుర్లు...?''

''ఎందుకిటునైపు వాలిపోయావు, , అయ్యో. ఆ పూలం పడిపోయింది...?''

''ఎంత బాగున్నావో సుమా...''

''ఇఫ్ యు డోంట్ మైండ్, ఇక్కడ తుంచేస్తాను...''

''థాంక్యూ! థాంక్యూ...''

మొక్కలు ఉలలూస్తున్నాయి. మొగ్గలు వికసిస్తున్నాయి. పువ్వులు నవ్వుతున్నాయి. రంగులు కళ్ళకు హాయినిస్తున్నాయి. లేలేత పచిమొలాలు రెక్కలు కట్టుకుని గాలిలోకి లేస్తున్నాయి. ఉండుండి ఒక తీగ కార్తికేయశర్మ బుగ్గను తాకుతూంది. ఇంకో కొమ్మ...ఎరా, నేస్తం, రా' అన్నట్లు ఆడుతూంది. 'చూచావా, , ,నువ్వు నాకు పోసిన ప్రేమలితంగా, నా విలువంతా కరిగించి ప్రాణం పోసిన నా కృతజ్ఞత ఇదుగో' అంటున్నట్లు సన్నటి మొక్క తన తలను మీద మొగ్గ మనోహరంగా ఒక పువ్వును పూసింది.

కార్తికేయకు ఆ ప్రకృతికీ మధ్య అది అతి సహజమైన బాంధవ్యం. అతడు వాటిని పలకరిస్తాడు. వాటితో పరాచికాలాడుతాడు. మందలిస్తాడు. లాలిస్తాడు. ఆ మొక్కలు, తీగలు చెట్లు అన్నీ కలిపి చాలా పెద్ద కుటుంబం, ఆ కుటుంబాని కతడు పెద్ద.

21వ శతాబ్దంలో కూడా కొందరు జడులు 'మీ పిచ్చిగాని మొక్కలతో మాటలేమిటండీ? అవి అంటే కార్తికేయ—'మొక్కలు ఊపిరితిత్తులు లేకుండానే ఉచ్ఛ్వాస నిశ్వాసలను నిర్వర్తిస్తున్నాయి. జీర్ణకోశం లేకుండానే నేల నుండి సూర్యరశ్మి నుండి సత్తువను తీసుకుని జీర్ణించుకోగల్గుతున్నాయి. కండరాలు లేకుండానే కదలుతున్నాయి. మరి చెవులు లేకుండా మాటలు వినలేవంటారా? అసలు మన భావాలను మాటలలోకి మార్చడం అన్నది

మానవులన్నా మన అనుమానాలకు విపర్యాసం భావాలను భావాలుగా గ్రహించగల పద్ధతి ఒకటి ఉన్నది. అది మొక్కలకు తెలుసు జంతువులకు తెలుసు. సర్వ ప్రకృతికీ తెలుసు. తన కన్న తెలుసుననుకుంటున్న మాటలు నేర్చిన అహంభావ పూరితుడయిన మానవుడొక్కడికే అది తెలియదు'. అంటాడు.

ఆ నది ఒడ్డున, తోట మధ్య, వెలుగునీడలు శ్రీ చక్రం మధ్య బిందువులా ఉండే అతడి ఇంటి ముందు వరండాలోకి అడుగు పెట్టగానే గుమ్మానికి కుడి వైపున నిలువెత్తున—జగదీశ చంద్రబోసు తైల వర్ణచిత్రం కన్పిస్తుంటుంది. ఎడమవైపున ఫ్రేము కట్టిన కాన్వాసు మీద బోసుయొక్క ఈ మాటలు రాసి ఉంటాయి:

“అనంతమైన ఈ ప్రకృతి మందిరంలో ఎన్నో భాగాలున్నాయి. ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క దారి ఉంది. ఒక్కొక్క ప్రవేశ ద్వారం ఉంది. భౌతిక శాస్త్రజ్ఞుడు ఒక్క ద్వారం చేసుకున్నాడు. రసాయన వేత్త ఇంకో గుమ్మం ద్వారా లోపలికి వస్తున్నాడు. జీవశాస్త్రజ్ఞుడు తట్టే తలుపు ఇంకొకటి. ఇట్లా ఎవరికి వారుగా వారివారి భాగాలలోకి అడుగు పెడుతున్నారు. కాని తమ భాగానికీ, ఇతర భాగాలకూ సంబంధం లేదనుకుంటున్నారు. అందువలననే ఖనిజమని, స్థావరమని, జంగమమని ప్రకృతిని విభజించారు. ఆ విభజన అసత్యం. ఎవరు ఎక్కడ ఏ జిజ్ఞాసతో అన్వేషణ మొదలుపెట్టినా గమ్యం మాత్రం అవిభాజ్యమూ, స్వయం పరిపూర్ణమూ అయిన జ్ఞానమే అని గుర్తుంచుకోవాలి. . .”

దాదాపు శతాబ్దం క్రింద బోసు వేసిన బాట మీద లూథర్ బర్బాంక్, జార్జి వాషింగ్టన్, డొరోతీ రిటలాక్, క్లీవ్ బాక్స్టర్ల వంటి జిజ్ఞాసువులు నడిచిన అడుగుజాడల్లో నడిచే కార్తికేయకు ఎప్పుడో కాని బయటి ప్రపంచంతో సంబంధం ఉండదు. అది కూడా ఆ ప్రపంచం అతడిని పిలిచినప్పుడే. . .

ఒకసారి అలాటి పిలుపు వచ్చినప్పుడు జరిగిన సంఘటన గుర్తుకొచ్చినపుడల్లా అతడు నవ్వుకుంటాడు. నవ్వి తోట వైపు కృతజ్ఞతతో చూస్తాడు.

అతడిని ఆ ఎంబసీవారంతా ప్రేమతో ఎందుకు పిలిచారో వూహించలేదని కాదు. కాని కళాకారులను మేధావులను, ప్రయోగశీలురయిన విశిష్ట వ్యక్తుల్ని పిలుస్తున్నామన్నారు కదా అని వెళ్ళాడు.

భారతదేశం పట్ల బయటికి మాత్రం ఎంతో ప్రేమాదరాలు ప్రకటించే జపానుకు లోలోపల భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని చూస్తుంటే లోలోపల కొంత ఈర్ష్య, అసహనం ఉంది. కాని అది వ్యక్తం కాకుండా జాగ్రత్త పడుతుంటుంది. ముప్పై ఏళ్ళ క్రింద అధోగతిలో ఉన్న భారత దేశం నైతిక పునరుద్ధరణతో పుంజుకుంది. వ్యక్తి శీలం ప్రాతిపదికగా ఏర్పడిన కొత్త వ్యవస్థలో ఇంకా లోపాలున్నప్పటికీ, ప్రాక్పశ్చిమాల సమ్మేళనం అనదగిన సమగ్ర జీవన విధానాన్ని ప్రపంచానికి ప్రసాదించిన భారతదేశం—ఈ భూమ్మీద అగ్రగామిగా నిలబడింది. అది చూసి కన్ను కుట్టిన కొన్ని దేశాలలో జపాను ఒకటి. వారి ఎంబసీ పార్టీకి తాను వెళ్ళాడు ఆ రోజు.

అంతమందిలోనూ అతడి రాకను ప్రత్యేకంగా గుర్తించారు. భవనం రెండో అంతస్తు మీది ఆ కళ్ళు. . .తెల్ల దోవతీ, కాషాయ రంగు కుర్తా, భ్రూమధ్య కుంకుమ బొట్టు, కుడి మణికట్టుకు పూల దండ, కళ్ళ జోడు—తో అతడు ప్రత్యేకంగానే ఉన్నాడు. కాని అతడిని రెండో అంతస్తు మీద గూఢచారి చూసింది అందువలన కాదు.


ఆ గూఢచారి లోపలికి తిరిగి “అదిగో వచ్చాడు.”

ఎంబసీలో రెండవ కార్యదర్శి కిటికీలో నుంచి చూశాడు. . .జనంలో కలిసిపోతున్న కార్తికేయను చూసి— “ఎలాగయినా ఇతడిని మన దేశానికి తరలించాలి. ఇతడి విద్య నుపయోగించి మన ఆహార కొరతను తీర్చాలి. . . చూపించాలి మన తడాఖా. . .కబుల్టాన్ చేరిస్తే తెలుస్తుంది. . .” అని మెల్లిగా అంటూ. . .పక్కనున్న బజర్ నొక్కాడు.

మరు నిముషం. . .నీలి కళ్ళ అపురూప సౌందర్యం ఆడదిగా అతడి ఎదుట నిలిచింది.

“హెలీనా. . .చేప గాలం వైపు వచ్చింది. ఎర నువ్వు. పార్టీ హడావుడిలో చల్లగా అతడిని వేరు చెయ్యి. డాబా మీదికి చేర్చు. . .అక్కడ శకటం రెడీ — గంటన్నరలో కబుల్టాన్ చేరుదాం” అన్నాడు కార్యదర్శి.

కబుల్టాన్ వారి దేశ రాజధాని.



Sobhagya-KF/83/1

"ఎస్సార్..' అంది ఫెలోనా.

...ఇవేమీ ఎరుగని కార్తికేయను ఆమె అరగంటలోగా పరిచయం చేసుకుని కబుర్లలోకి దింపి, అతడు ఎడారులలో ధాన్యం పండించడం గురించి చర్చించి...వెయిటర్‌ని పిలిచి రెండు గ్లాసుల కూల్‌డ్రింక్ తెప్పించింది.

పంచేంద్రియాలకన్నా అతీతమయిన గ్రహణ శక్తితో అన్నీ వింటూ, మాట్లాడుతూ, చిరునవ్వుతో ఉన్న కార్తికేయ ఆ డ్రింక్‌లు రాగానే, ఆమె అందిచ్చిన గ్లాసుని కుడిచేత్తో పైకెత్తాడు.

కుడి మణికట్టుకు కట్టిన పూదండలోని లేత తులసి ఆకు కొన హఠాత్తుగా అతడి దృష్టినాకర్షించింది. ఆ కొన నల్లగా మాడినట్లనిపించింది. గ్లాసును క్రింద దాచాడు.

ఫెలోనా నిశ్చేష్టురాలైంది.

"ఒక్క నిముషమండీ... ఆయన నొక్కసారి పలకరించి వస్తా" నంటూ లేచాడు.

ఎంతో శిక్షణ పొందిన ఫెలోనా కూడా అతడు ఆ భవనం వదిలి వెళ్ళిన అయిదారు నిముషాల తర్వాతకాని ఆ విషయం తెలుసుకోలేకపోయింది...

..."మళ్ళీ పిలవలేదు ఆ ఎంబసీవారు. ఎందుకంటావ్ తులశమ్మా..." అని నవ్వుకుంటుంటాడు కార్తికేయ. అమెరికాలో క్లిబాక్ స్టర్ నేర పరిశోధనకు మొక్కలను వాడిన ప్రయోగాలకు భారతదేశపు వృక్షాయుర్వేద సూత్రాన్ని జతపరచి, బోసు యొక్క టెక్నిక్ నింకా అభివృద్ధి పరచిన అతడి చేతి మీది దండ ఎన్నెన్ని శక్తులకు, తరంగాలకు, ప్రేరేపణలకు స్పందిస్తుందో... అతడికి తెలుసు. ఆ మొక్కలకు తెలుసు. అందుకే ఆ నవ్వు.

• • • •

"సప్తవర్ణ పాత్ర అదృశ్యమయం?"

"తీన్‌మూర్తి భవన్‌లో అంతర్జాతీయ చోరీ ముఠా!'"

"ఏడు రంగుల పాత్ర ఎలా పోయినట్లు?"

—వంటి పతాక శీర్షికలతో నిలవేస్తున్న దినపత్రికలు.

వేలిముద్ర నిపుణుల నుండి హైలోగ్రాఫిక్ నిపుణులదాకా సమర్పించిన నివేదికలు.

ఇంటర్ పోల్, ఐరాస ప్రత్యేక భద్రతాదళం వారి రహస్య సమాచార డోసియర్లు.

మధ్య మేజా మీద ఉండగా, దాన్ని చుట్టూ ప్రధాన మంత్రి, హోంమంత్రిణి, విదేశాంగ మంత్రి భద్రతా ప్రధానాధికారి, పింకీసింగ్ కూర్చుని ఉన్నారు. ఆరు గంటల సుదీర్ఘ చర్చల అనంతరం కార్తికేయకు కబురు వెళ్ళింది.

అతడు వచ్చాడు.

మరో గంటన్నర తర్వాత పథకం సిద్ధమయింది.

—ఆ మరు శుక్రవారం సాయంకాలం రాష్ట్రపతి భవన్ వెనుకనున్న విశాలమైన ఉద్యానవనంలోకి గంధర్వులు, కింపురుషులూ దిగి వచ్చామనుకున్నారు కాని అది వారి లోకం కాదనుకుని ఎవరికంటా పడకుండ వెళ్ళిపోయారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వాటయిన ఆనాటి పార్టీకి దేశ, విదేశాల అతిరథ మహారథులు వచ్చారు. పార్టీ కోలాహలంగా సాగుతూంది. హఠాత్తుగా ఒక ప్రకటన వినబడింది.

"అతిథులందరికీ శుభవార్త! ఆరు రోజుల క్రింద కనపడకుండా పోయిందనుకున్న 'అపూర్వమైన ఏడు రంగుల పాత్ర' ను మా అతిథులు ఇవాళ చూచే అవకాశం కల్పిస్తున్నాము. ఉద్యానవనానికి దక్షిణం వైపున గుల్‌మొహార్ చెట్టు క్రింద మేజా మీద ఆ పాత్రనుంచాము... దయచేసి చూడదలచినవారంతా ఒక వరుసగా రమ్మని ప్రార్థన..."

ఆ ప్రకటన అతిథి అర్ణవంలో అలలు రేపింది.

"భేష్..."

"కంగ్రాట్స్, ప్రైమ్ మినిస్టర్!"

"దీస్ ఇండియన్స్ ఆర్ గ్రేట్..."

"పోదాం పదండి చూద్దాం..."

"ఆన లా రంగుల మిస్టరీ ఏమిటో—"

"అంతకన్నా మిస్టరీ...అది పోయి మళ్ళీ దొరకడం—"

గుల్‌మొహార్ చెట్ల పందిరి కింద టేబిల్ మీద గాజు పెట్టెలో ఆ పాత్ర ఎర్రటి గులాబీలా మెరుస్తూంది.


చూడదలిచేవారందరూ క్యూలో వస్తున్నారు. చూస్తున్నారు. వెస్తుపోతున్నారు.

—ఆ మేజా వెనకాల దట్టమైన పొద వెనుక ఒక తులసి మొక్కను పాలిగ్రాఫ్ లై—డిటెక్టర్ ఎలక్ట్రోడ్‌లతో కలిపి ఉంది. డిటెక్టర్ చివర ఉన్న అతి సన్నటి కలంపాళీ ఒక గ్రాఫ్ పేపర్

---


అతి త్వరలో - పాతకాలపు లెటర్ ప్రెస్‌కు వీడ్కోలు చెప్పి, 'డై-లిథో' ముద్రణకు స్వాగతమివ్వబోతున్నది. పాత చీకటులను పటాపంచలు చేసి పాఠకుల కన్నులకు లేత వెలుగు లాంటి వెన్నెల వెలుగును విరజిమ్మబోతున్నది. ఇక 'ఆంధ్రప్రభ' అక్షరాలకు 'అంటరానితనం' వుండదు. మరికొద్ది నెలల్లోనే - 'కంప్యూటరైజ్డ్ ఫోటో టైప్‌సెట్టింగ్' అనే మరో అద్భుతాన్ని తెలుగుపత్రికా లోకంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రభ ఆవిష్కరించబోతున్నది. న్యూస్ పేపర్ ప్రింటింగ్ టెక్నాలజీలో నూతనాధ్యాయాన్ని సృష్టించబోతున్నది. రంగురంగుల చిత్రాలతో మీ మనస్సనే వెన్నెల పత్రంపై చెరగని ముద్ర వేయబోతున్నది.

డై-లిథో ముద్రణ ప్రారంభమైన తర్వాత తెల్లని కాగితంపై నల్లని అక్షరాలు తెలుగులో మీకే పత్రికలోనూ కనిపించనంత స్పష్టంగా కనిపిస్తాయి. ఇక ఫోటోటైప్‌సెట్టింగ్ ముద్రణ ఆరంభమైతే తెలుగు అక్షరాలకే కొత్త సొగసు వస్తుంది ఆ అక్షరాల తేటదనమే వేరు. ఆ నీటుదనమే వేరు.



మీద ఉంది. ఈ యజ్ఞానికి సూటు, బూటూ, హేటు, వల్లంటి కళ్ళద్దాలు వేసుకున్నాయన పౌరోహిత్యం వహిస్తున్నాడు. ఆయనగాని, ఆ ఏర్పాటుగాని ఎవరికీ కనపడని పద్ధతిలో ఉంది.

జనం ఒక్కొక్కరే దగ్గరయినకొద్దీ. . . పాళీ తిన్నగా గీరలు గీస్తూంది. . .ఒక్కొక్కసారి కొద్దిగా పైకెగసి పడుతూంది. కళ్ళజోడాయన దృష్టి ఆ క్షణం కూడా ఆ పాళీ కదలికను వదలడం లేదు.

ముప్పావు గంటయింది. దాదాపు వందా పాతిక మంది చూచి వెళ్ళారు.

ఉన్నట్లుండి పాళీ ఎవరో తోసినట్లు బలవంతాన తోసినట్లుగా పైకి లేచింది. విపరీతమైన కంపనంతో పైకి క్రిందికి, పైకి క్రిందికి ఎగసెగసి పడసాగింది.

కళ్ళజోడాయన కళ్ళజోడు తీశాడు. మేజా అవతల ఉన్న వ్యక్తిని చూసాడు.

నీలి రంగు పూల ప్రింటున్న బుష్‌షర్ట్‌లో బంగారు రంగు జుత్తుతో ఉన్నాడా మధ్య వయస్కుడు.

కళ్ళజోడాయన తన దగ్గర క్రిందపడుకున్న బెరెట్ టోపీ చెవిలో ఊదాడు.

నీలి రంగు బుష్‌షర్ట్ నడవలేక నడవలేక ముందుకు నడిచాడు. పది గజాలు దాటకుండనే బెరెట్ టోపీ అతడిని సమీపించింది.

"వన్ మినిట్ ప్లీజ్. . .ఒకసారి మీ లైటర్ ఇస్తారా?" నీలి రంగు షర్ట్ తను ఇచ్చాడు. బెరెట్ టోపీ వ్యక్తి అది అందుకుంటూ క్రింద జారి పడ్డాడు. 'అరెరె. . .' అంటూ నీలి రంగు షర్ట్ తను అతడి మీదికి వంగాడు. వంగిన అతడి మొహానికొక వాసన తగిలింది. మరుక్షణం అతడు స్పృహను కోల్పోయాడు. బెరెట్ లేచాడు. మరో ఇద్దరి సాయంతో అతడిని అంబులెన్స్‌లోకి తీసుకువెళ్ళాడు.

రాత్రి పదింటికి ప్రధానికి ఫోన్ వచ్చింది.

—"ఎస్ సార్. దొరికింది. . .అవున్సార్. ఆ నీలి రంగు షర్టు వ్యక్తి బెర్లిన్ నుండి వచ్చిన సాంకేతిక బృందంలో సభ్యుడండి. . .ఈ వారం రోజుల నుండి ఆ పత్రం వాళ్ళ డిప్లొమాటిక్ మిషన్ శకటం డిక్కీలోనే ఉండండి. సాయంకాలం రాష్ట్రపతి భవన్ వాకిట్లో శకటం ఉందండి—" అని వివరించాడా భద్రతాధికారి. ఆ బృందంవారినెలా అదుపులోకి తీసుకోవాలో వివరించాడు. డూప్లికేట్ పత్రం ఇంకా రాష్ట్రపతిభవన్‌లోనే ఉందని చెప్పాడు.

సూటూ, బూటూ, హేటూ, కళ్ళజోడు తీసేసి మామూలు దోవతి, కుర్తాలోకి మారాడు కార్తికేయ. హాయిగ వెన్నెట్లో పందిరి పక్కన కూర్చున్నాడు.


హఠాత్తుగా హారన్ మోగింది.

ఇంకా ఏమిటీ న్యూసెన్స్ అనుకుంటూండగానే. . "దేశం రక్షించిన నా కృతజ్ఞతలు అందుకోండి కార్తికేయ గారూ" అంటూ ప్రధాని వచ్చారు.

సంభ్రమంతో లేచి నిలిచాడతను.

లేచి నిలబడుతూ—"సారీ!" అని కార్తికేయ క్షమాపణ చెప్పింది తన చేతి విసురు తగిలిన ద్రాక్షారా మొక్కతో!

*




**Printed and Published on behalf of Andhra Prabha Pvt. Ltd. by MANOJ KUMAR SONTHALIA at the Dinamani Press, Express Estate, Madras - 600002. Editor : POTTURI VENKATESWARA RAO.**